# విశ్వాసం

భాగం - 1

## పాఠము-6



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

పాఠము – 6

# విశ్వాసం

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జేమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

నేడు మనము **"విశ్వాసం"** అను పాఠమును ధ్యానించుకుందాం. విశ్వాసం అనేది ప్రతిఒక్కరూ ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ప్రయోగిస్తుంటారు –

- మరుసటి రోజు ఉదయం సూర్యుడు ఉదయిస్తాడని ఒకడు **విశ్వసించుచున్నాడు.**
- ఒక నెల **పనిచేసి,** ఆ నెలాఖరిలో **జీతము** దొరుకునని ఒకడు **విశ్వసించుచున్నాడు.**
- వేరొకడు **బ్యాంకులో చెల్లించిన** డబ్బు భద్రముగా వుంటుందని **విశ్వసించుచున్నాడు.**

అలాగే ప్రతి ఒక **మతములోను విశ్వాసమున్నది,** అది నానావిధములుగా ఉన్నది.



**హిందు** మతమునకు చెందిన ఒకరు విగ్రహములు, పూజ పునస్కారములు మరియు అచారాలపై **విశ్వాసము** కలిగియున్నారు.

వారు **గోవులను** పవిత్ర జంతువుగాను, గోమూత్రమును పవిత్రమైనదిగాను **విశ్వసించుచున్నారు.**

**ఇది వారికున్న విశ్వాసము !**



అలాగే, **ఇస్లామీయా** మతమునకు చెందిన ఒకరు ఒకరకమైన **సుగంధ ద్రవ్యములను** కలుపుకొని స్నానము చేయుట ద్వారా దుష్టశక్తుల నుండి భద్రత కలుగునని **విశ్వసించుచున్నారు.**

**ఇది వారికున్న విశ్వాసము !**



**బౌద్ధమతస్తులు** పునర్జన్మ మరియు పునరావతారం యందు గొప్ప విశ్వాసముంచుచున్నారు, అలాగే వారి ఆత్మ **నిర్వాణ**(Nirvana) స్థితిని లేదా ముక్తిని పొందుటకు వారు అనేక సార్లు జన్మిస్తూంటరు **(ఇలా ఆ స్థితి పొంది పునర్జన్మ నుండి విముక్తి పొందుతారు).**

**ఇది వారికున్న విశ్వాసము !**



క్రైస్తవులలో **రోమన్ క్యాథలిక్** సంఘస్తులు **దక్షిణ భారత దేశములోని "వేలాంకణ్ణి" చర్చిని** దర్శించి అక్కడ మరియమ్మకు మ్రొక్కి ప్రార్ధనలు చేసెదరు, మరియు అక్కడున్న ఫాదర్లు భుజముపై వెసుకొనే వొక వుడుపును, జపమాలను, పవిత్ర జలమును,..మొదలగు

వాటిని కొని ఉపయోగించుట ద్వారా వారికి భద్రత ఉండునని, ప్రార్ధనలకు జవాబు మరియు సమస్యలకు పరిష్కారము దొరుకునని నమ్ముచున్నారు.

**ఇది వారికున్న విశ్వాసము !**



**పెంతెకోస్తు** క్రైస్తవ సంఘస్తులందరు కలిసి బిగ్గరగా కేకలు వేసి మాటలాడుట(అన్యభాష) యందు మరియు అద్భుతాలపై నమ్మకం కలిగియున్నారు. మరియు వారు పరిశుద్ధాత్మను మహిమపరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

**ఇది వారికున్న విశ్వాసము !**

**ఇలాగున ఈ లోకమందు విశ్వాసమునకు అనేక ఉదాహరణలు చెప్పొచ్చు !**



ఇప్పుడు మనమొక ప్రశ్నకు జవాబును తెలుసుకుందాం-

**విశ్వాసమనకు సరియైన అర్ధమేమి ?**

**మనం దానిని ఎలా నిర్వచించగలం ?**

దీనిని గూర్చి బైబిలును పరిశీలించి చూశామంటే-

హెబ్రీయులు 11:1

**"విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది."**

అవును! విశ్వాసం అనగా కంటికి కనిపించని విషయాలపై బలమైన నమ్మకం లేదా నిశ్చయం.

**ఉదాహరణ:** దేవుడు...మరియు ఆయన ఉనికి.

ఇలాగున **విశ్వాసమును మూడు** రకములుగా విభజించవచ్చును.

## 1. రక్షణనిచ్చు విశ్వాసం

ఇది ప్రస్తుతపు శ్రమ మరియు మరణపు స్థితి నుండి **రక్షణను** ఇచ్చు విశ్వాసము. అన్ని మతాలకు వివిధ రక్షణ ప్రణాళికలున్నవి.

బైబిలు నందు — యోహాను 3:16

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."**

## 2. అనుదిన విశ్వాసం

ఇది మన **అనుదిన** జీవన వ్యవహారములలో దైవసహాయము, భద్రత, మరియు నడిపింపు కొరకు ఉపయోగించే విశ్వాసం.

బైబిలు నందు — మత్తయి 6:11

**"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము."**

## 3. సిద్ధాంతములపై విశ్వాసం

ఈ విశ్వాసము ఉపదేశములు లేదా **సిద్ధాంతములపై ఆధారపడి** యుండును.

ఇది వివిధ మతాల మధ్య మారుతూ ఉండును మరియు వివిధ, క్రైస్తవ సంఘముల యందు కూడ వ్యత్యాసముగా ఉన్నది.

**ఇలాగున మూడు రకముల విశ్వాసమును ప్రజలందరు తమ అనుదిన జీవితములలో ఏదో ఒక విధముగా ఉపయోగించడం చూడగలము.**

అనేక క్రైస్తవ సంఘముల యందు కూడ వ్యత్యాసముగా ఉన్నది.
ఇది ఇప్పుడు మనలను **మరొక్క వ్యత్యాసమైన విశ్వాసమునకు** నడిపించుచున్నది.

ఇది బైబిలు నందు వ్రాయబడియున్నది !
క్రింది వాక్యమును చదివి విశ్వాసమును గూర్చి తెలుసుకుందాం–

**యూదా 1 : 20**

**"ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు..."**

ఔను, అది **"అతిపరిశుద్ధమైన విశ్వాసము"**గా పిలువబడుచున్నది.
ఇదివరకు మీరు ఇటువంటి విశ్వాసమును గూర్చి వినియున్నారా?

**ఈ "అతిపరిశుద్ధమైన విశ్వాసము" అనగానేమి?**
**దానిని "కట్టుకొనుట" అంటే అర్థమేమి ?**

ఈ **విశ్వాసమును** గూర్చి మరల క్రింది వాక్యములో చదువుదాం–

**యూదా 1 : 3**

**"...exhort you that ye should earnestly contend for THE FAITH WHICH WAS ONCE DELIVERED UNTO THE SAINTS."**

**పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ(విశ్వాసము) నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను."**

ఔను, ఈ **అతిపరిశుద్ధమైన విశ్వాసము**
దేవుని అద్వితీయ కుమారుడగు యేసుక్రీస్తు ద్వారా
**"పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడినది".**

ఈ **"విశ్వాసమును"** గూర్చి అర్థము చేసుకొనుటకు **"కుమారుడు"** తనతో పాటు ఏమి తెచ్చెనో ముందుగా తెలుసుకొనవలెను.

దానికిగాను క్రింది వాక్యమునకు పేజిలను త్రిప్పెదము–

**యోహాను 1 : 17**


**"ధర్మశాస్త్రము మోషేద్వారా అనుగ్రహింపబడెను కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను."**

ఔను, ఇక్కడ అతిపరిశుద్ధమైన విశ్వాసమును **"కృపయు, సత్యమును"** సూచించబడడియున్నది.

యేసుక్రీస్తు ద్వారా కలిగిన **"కృపయు, సత్యమును"** అనగానేమి?

**హెబ్రీయులు 1 : 2**

**"ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను..."**



ఔను, యేసుక్రీస్తు ద్వారా కలిగిన ఈ **"కృపయు, సత్యమును"...దేవుని యొక్క మాటలే !!**

**యేసు దేవుని మాటలను పలికెనని,** క్రింది వాక్యమును చదివినప్పుడు స్పష్టమగుచున్నది-

**యోహాను 3 : 34**

**"...ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండ ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును."**

ఔను, యేసు పలికిన మాటలు దేవునివే అని స్పష్టముగా అర్థమగుచున్నది.

ప్రస్తుతం, మనము దేవుని మాటలను గూర్చి ఏమి చదువుకొనియున్నాము?



**యోహాను 17 : 17**

**"...నీ వాక్యమే సత్యము."**

అవును, దేవుని మాటలే...**సత్యము.** ఈ సత్య వాక్యములను యేసు తన శిష్యులకు బోధించెను

మరియు ఈ **సత్య వాక్యములను** ఆధారముగా చేసుకొని కట్టబడినదే **విశ్వాసము.**

దానినే...**"అతిపరిశుద్ధమైన విశ్వాసము"**గా పిలుచుచున్నాము.

**కాబట్టి, బైబిలు నందు వ్రాయబడిన ప్రకారము, సత్యము అను దేవుని మాటలపై ఆధారపడియున్న విశ్వాసమే ఈ "అతిపరిశుద్ధమైన విశ్వాసము".**

నిజముగా, ఈ ప్రపంచములో ఎందరు **సత్యమును అన్వేషిస్తున్నారు** ?

మన చుట్టూ ఎందరో వారికివారే సత్యవంతులమని **భావించుకొనుట** చూస్తున్నము.






అయితే, **"ఇది సత్యము"**...అను దేవుని **సాధారణమైన** మాటల యొక్క మెల్లని స్వరమును మాత్రమే మనము గ్రహించగలము.

**దీనిని మీరు విశ్వసించుచున్నారా?**

అనగా, మీరు బైబిలును **సత్యమని** విశ్వసించుచున్నారా?

నేడు అనేకులు బైబిలు మీద **పరిపూర్ణమైన నమ్మకమును** లేదా విశ్వాసమును ఉంచుట లేదు?

క్రైస్తవుల మధ్య **అనేకులకు** బైబిలులోని **పుస్తకములను** గురించి కూడా తెలియదు,

దానిని అర్థము చేసుకొనక అలాగే వదిలివేస్తున్నారు.

(ఉదాహరణకు: **ఎస్తేరు,ఎజ్రా,తీతు..మొ//** బైబిలు నందున్న పుస్తకముల యొక్క పేర్లు అని కూడా అనేకులు ఎరుగకున్నారు, మరియు ఇవి బైబిలు నందు **క్రొత్త నిబంధనలో** వస్తుందా లేదా **పాత నిబంధనలో** వస్తుందా అని కూడా తెలియదు.)

బైబిలు నందున్నవి దేవుని మాటలేయని **దృఢముగా విశ్వసించే** మనము, దేవుడు తన మాటలను ఎంత చక్కగా బయలుపరచుచున్నాడో క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం-

**హెబ్రీయులు 1 : 1,2**

**"పూర్వకాలమందు నానాసమయములలోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను..."**

**ఔను, ఇదే దేవుడు తన మాటలను...బయలుపరచే పద్ధతి !**

ఇక్కడ, పై వాక్య భాగం **సూచన భాషలో** వ్రాయబడియున్నది, దాని అర్థమును తెలుసుకుందాం

**"పూర్వకాలమందు"** → ఇది **పాత నిబంధన** కాలమును సూచించును.

**"నానాసమయములు"** → ఇది **పాతనిబంధన కాలమునకు** తీసుకొనబడిన **1600 సం//లను** సూచించును.

**"నానా విధములుగా"** → ఇది **ప్రపక్తల** ద్వారాను, **దేవదూతల** ద్వారాను చెప్పబడిన ప్రవచనమును, చిహ్నాలను, చాయలను సూచించుచున్నది.

**"ఈ దినముల అంతమందు"** → ఇది **క్రొత్త నిబంధన** కాలమునకు చెందిన యూదుల యుగము యొక్క **"ఆఖరి" 100 సం//లను** సూచిస్తుంది.

"కుమారుని ద్వారా"

ఇదే యేసు 12 అపొస్తలులకు బయలుపరచిన మాటలను మరియు మన కొరకు వారు వ్రాసిపెట్టిన మాటలను సూచించుచున్నది.

**ఇలాగున దేవుని మాటలు రెండు భాగములుగా విభజించబడినది,**

**పాత నిబంధన** **క్రొత్త నిబంధన**

**39 పుస్తకములు** **27 పుస్తకములు**

**మొత్తము - 66 పుస్తకములు**

ఇలాగున ఈ 66 పుస్తకముల యందు దేవుని మాటలు అను **"సత్యము"** బయలుపరచబడియున్నది.


**ఈ 66 పుస్తకములు దేవుని ద్వారా సంపూర్ణముగా బయలుపరచబడినది.**

**ఇది ఆదికాండము నుండి ఆరంభమై ప్రకటన గ్రంథముతో ముగించబడుతుంది.**

ఈ విషయాన్ని క్రింది వాక్యము ద ృఢపరస్తున్నది-

**ప్రకటన 22 : 18,19**

"ఎవడైనను వీటిలో మరి ఏదైనను కలిపినయెడల,...ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వక్యములలో ఏదైనను తీసివేసినయెడల. దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవ ృక్షములోను పరిశుద్ధపట్టణములోను వానికి పాలులేకుండ చేయును."



ఔను, ఇది దేవుని వాక్యములలో ఏదైనను **తీసివేయరాదని, కలుపరాదని** హెచ్చరించే దేవుని ఆదేశంగా ఉన్నది.

మరి **కొందరు క్రైస్తవులు వాదం చేయున్నారు,** కాని బైబిలు నందు చేర్చవలసిన పుస్తకములు వేరేదియు లేదు.

దీనిని గూర్చి మరలా క్రింది వాక్యములో చదువుదాం-

**ద్వితి. కాండము 12 : 32**

**"నేను మీ కాజ్ఞాపించుచున్న ప్రతి మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవు ఏమియు కలుపకూడదు, దానిలో నుండి ఏమియు తీసివేయకూడదు."**

ఔను, దేవుని వాక్యములలో దేనిని **"కలుపకూడదు"**, **"తీసివేయకూడదనుటకు"** మరొక ఆజ్ఞ.

ఇదే విషయాన్ని మరొక వాక్యములో కూడా చదువుదాం–

**సామెతలు 30 : 6**

**"ఆయన మాటలతో ఏమియు చేర్చకుము, ఆయన నిన్ను గద్దించునేమో అప్పుడు నీవు అబద్ధికుడవగుదువు."**

ఇక్కడ దేవుని వాక్యములలో ఏదైనను **చేర్చువారికి,** దేవుడిచ్చే మరొక **కఠినమైన హెచ్చరిక.**


కాబట్టి, దేవుడు తన వాక్యములలో దేనిని "కలుపకూడదు", "తీసివేయకూడదనుట" యందు **ఖండితముగా** ఉన్నాడు, మరియు తన మాటలు **యథార్థతను, పరిశుద్ధతను** కొల్పోకుండునట్లు జాగ్రత్త కల్గియున్నాడని **స్పష్టమౌతున్నది.**

దీనిని గూర్చి **అపో. పౌలు** క్రింది వాక్యమున తెలుపుచున్నాడు–

**అపో. కార్యాములు 20 : 27**

**"దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు."**

కాబట్టి ఇక్కడ అపో. పౌలు "నేనేమియు దాచుకొనలేదు" **అన్నియు** మీకు తెలిపితినని ఆయన యొక్క మాటలను గూర్చి చెప్పుచున్నాడు.



అవును, దేవుని మాటలను మనము మనుష్యులకు తెలుపునప్పుడు...

వారిని ప్రీతిపరచునట్లు మాటలను ఎంపికచేసుకొని బోధించక,
**దేవుని సంతోషపరచునట్లు** ఆయన చెప్పిన మాటలను
ఉన్నది ఉన్నట్లు బోధించుటకు **జాగ్రత్తపడవలెను.**

ఇలాగున ఖచ్చితమైన దేవుని ఆజ్ఞలను చూచిన తారువాత,
మనలో ఒక ప్రశ్న రావచ్చును-

**నేడు మన చేతిలో నున్న బైబిలు నందు వాక్యములను**
**"కలుపుటకు, తీసివేయుటకు" వీలు లేకుండా ఉన్నదా?**

ఈ ప్రశ్నకు **జవాబు చాలా ఆశ్చర్యముగా**...లేదు అనుటయే !

మన బైబిలు గ్రంథము నందు **రెండు భాగములు కల్పితముగా చేర్చబడియున్నదని** ఎన్ఐవి(**NIV Bible Version**) ఆంగ్ల బైబిలు అనువాదం ద్వారా స్పష్టంగా నిరూపించబడ్డాయి.

నేడు మన చేతిలోని ముద్రించిన బైబిలు **"మూలప్రతులలో"** నుండి అనువదించబడినది.

## "మూలప్రతులు" అనగానేమి?

ముద్రణయంత్రము కనిపెట్టుటకు ముందు బైబిలు గ్రంథమును గొర్రెలు, పశువుల చర్మముపై **చేతితో** వ్రాసిరి.



వీటినే **చర్మపు చుట్ట** అంటారు మరియు దీనిని తరచుగా ఉపయోగించుట ద్వారా సుమారు 50-60 సం//ల తర్వాత ఆ చుట్టపై చేతితో వ్రాసినవి మసకబారింది.

కాబట్టి పూర్తి బైబిలు గ్రంథమును **మరలా** వ్రాయవలసిన ఆవశ్యకత ఏర్పడినది.




ఆ విధంగా 1400 సంవత్సరాల కాలంలో బైబిలు గ్రంథము **పలుమార్లు దిద్దబడి, వ్రాయబడి యున్నది.**

ఈ చేతితో వ్రాసిన **"మూలప్రతులను(manuscripts)"** క్లుప్తముగా "ఎంఎస్ఎస్**(MSS)**" అని పిలుస్తారు.

**ఉదాహరణకు:** సిరియాక్ ఎంఎస్ఎస్, వాటికన్ ఎంఎస్ఎస్...మొదలైనవి.

ప్రస్తుతం ఆంగ్లములో చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన

## "కింగ్ జేమ్స్ వెర్షన్"
## KING JAMES VERSION (KJV)



**బైబిలు క్రీ. శ. 1611వ సంవత్సరము ముద్రించబడినది మరియు మూలప్రతులలో నుండి 16వ శతాబ్దములో అనువదించబడినది (ముద్రించుటకు సుమారు 100 సం//లు ముందు నుండి).**

# మృత సముద్రము దగ్గరలోని కుమ్రాన్ గుహలు




తరువాత క్రీ.శ. 1940వ సంవత్సరము మృత సముద్రము దగ్గర ఉప్పుతో కప్పబడిన **కుమ్రాన్ గుహలలో(QUMRAN CAVES)** నుండి **రెండవ లేదా మూడవ శతాములో** వ్రాయబడిన చర్మపు చుట్టలు కనుగొనబడినవి.

**ఆశ్చర్యముగా, సుమారు 1500 సం//కు పైగా ఈ చర్మపు చుట్టలు ఉప్పుచే భద్రపరచబడియున్నది.**

ఈ మూలప్రతుల నుండి –
ఎన్ఐవి (ది న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్) లేదా (NIV(NEW INTERNATIONAL VERSION)) అని పిలువబడే ఆంగ్ల బైబిలు తర్జుమా చేయబడినది.

ఈ తర్జుమా ద్వారా అనేక పదములు, వాక్యములు, తర్వాత బైబిలు నందు క్రొత్తగా **చేర్చబడినవి.**

బైబిలులో అలా **చేర్చబడిన రెండు** పెద్ద వాక్య భాగములేవనగా





**1. మార్కు 16: 9-20**

**మరియు**

**2. యోహాను 7:53, 8:11**

**అత్యంత నమ్మకమైన ఆది మూలప్రతులు మరియు పురాతన సాక్ష్యములు మార్కు 16:9-20 మరియు యోహాను 7:53,8:11 వాక్య భాగములకు లేవు.**




**ఎన్ఐవి బైబిలు నందు పై వాక్యముల యొక్క ఒక్కొక్క పేజి క్రిందివ్వబడిన సూచనలు ఈ నిజాన్ని రుజువుచేస్తున్నది.**

**మీరు దీనిని గమనించారా?**

**ఇది మీకు ఆశ్చర్యముగా లేదా?**

కాబట్టి, దేవుని మాటలు చదువుటలో మనము చాలా జాగ్రత్తగా ఉండాలి. వేర్వేరు భాషలలోని అనేక అనువాదములను పరిశీలించి చదువాలి.

ఆ ప్రకారము లోతైన బైబిలు పఠనమునకు అవసరమైన రెండు ముఖ్యమైన తర్జుమాలు ఏవేవనగా.



**1. కింగ్ జేమ్స్ వెర్షన్(కెజెవి)/**

**The KING JAMES VERSION ( KJV.)**

**(పాత తర్జుమా)**



**2. ది న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్(ఎన్ఐవి)/**

**The NEW INTERNATIONAL VERSION (NIV.)**

**(క్రొత్త తర్జుమా)**


**దేవుడు బయలుపరచి, వ్రాసియుంచిన** ఆయన మాటలపై "విశ్వాసము" **ఆధారపడినందువలన,** దేవుని మాటలను స్పష్టముగా తెలుసుకొనుట అవశ్యమైనది.

## అతిపరిశుద్ధమైన విశ్వాసము

ఆది కాల సంఘము **"విశ్వసించే సత్యము"** బైబిలు నందున్నదా లేదా అని **పరిశీలించి చూచుటలో** జాగ్రత్త కలిగియుండిరి... అది వారికి చాలా ముఖ్యమైనది. మనము బెరయా పట్టణస్థులను గూర్చి చదువుదాం–

**అపొ. కార్యములు 17 : 11**

**"వీరు థెస్సలొనికలో ఉన్నవారికంటె ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలు సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి."**



ఔను, బెరయా పట్టణస్తులు పౌలు ద్వారా వినిన ప్రతి వేద వాక్యములను పరిశోధించి మరి ధృవీకరిస్తారు, **పౌలు అంతటి గొప్ప వ్యక్తి యొక్క బోధలైనా సరే !**

అందుకే వీరిని పౌలు **"ఘనులు"** అని ప్రస్తావిస్తున్నాడు.

మనకు **అతిపరిశుద్ధమైన విశ్వాసము** ఉండినయెడల, బెరయా పట్టణస్తుల వలె మనము కూడా దేవునికి ప్రీతిపాత్రంగా ఉండాలి.

**మనకెలాంటి విశ్వాసమున్నది?**

**ఇది కేవలం విశ్వాసమా, లేక...-**
**"అతిపరిశుద్ధమైన విశ్వాసమా" ?**

**ఈ ప్రశ్నకు సమాధానం ముఖ్యమా?**

ఔను, జవాబు ముఖ్యమైనదే. ఎందుకంటే, మనము దేవుని మాటలను చదివినప్పుడు–

**"నీవాక్యమే సత్యము"**

అంతేకాక, విశ్వాసము అనునది దేవుని వాక్యము ఆధారముగా **కాకుంటే**...అది **అసత్యము** !!

లేదా దేవుని సంబంధమైనది **కాదు** మరియు దీనిని గూర్చి బైబిలు నందు చదివినప్పుడు

**1 తిమోతి 4:1**

**"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు."**

ఔను, బైబిలు **వాక్యానుసారము** కాని **విశ్వాసము** దయ్యముల సంబంధమైనది. దీనిని గూర్చి చదువుదాం–

**యోహాను 8 : 44**

**"...ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాదు వానియందు సత్యమే లేదుబీ వాడు అబద్ధమాడినప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును. వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునై యున్నాడు."**

కాబట్టి మన నమ్మకము ఎలాంటిది అని శోధించి చూచుట **అవశ్యము.**
మనకున్నది **"అతిపరిశుద్ధమైన విశ్వాసమా"**?
లేదా కేవలం **"విశ్వాసం"** మాత్రమేనా ?

**మనము క్రిందనున్న కార్యములను గూర్చి ఎలాంటి విశ్వాసము కలిగియున్నాము-**

## 1.మనిషి ఆత్మ దానిని గూర్చిన ఉపదేశమ

**ఆత్మ నాశనములేనిదా ?**

**అది మరణించునా ?**

**ఆత్మ అనగానేమి ?**

**అన్ని మాతములలోని బోధనలవలె బైబిలు గ్రంథములో కూడా ఆత్మ గురించి ఉన్నదా?**



## 2. త్రిత్వము



**మరియు మూడు దేవుళ్లు ఒక్కరే అనే మర్మమును...**

**ఎలా అర్థము చేసుకొనగలము ?**

**దేవుడు ఒక "దైవీక మర్మమా" ?**

**దేవుని గూర్చి ఎవరూ తెలుసుకొనలేరా ?**



## 3. నరకము

### నరకము అనగానేమి ?

హిందువులు చెప్పే యమలోకము, బైబిలు నందు చెప్పే నరకము ఒకటేనా?

మీరు నకరములో చనిపోగలరా ?

నరకమును గూర్చిన సత్యమేమి ?



## 4. బైబిలు నందున్న కాల లెక్కలు

మరియు ఆదాము సృష్టించబడిన నాటి నుండి ఇప్పటివరకున్న
కాలము యొక్క అధ్యయనం.

మనిషి ఎన్ని సంవత్సరములు భూమిమీద జీవించుచున్నాడు?

ఇది శాస్త్రవేత్తలు బోధించినట్లు ఇది మిలియన్ల సంవత్సరాములు
కలిగియున్నదా?



## 5. అంత్యక్రీస్తు మరియు “666”



ఎవరు ఈ అంత్యక్రీస్తు ?

అంత్యక్రీస్తు ఒకే ఒక వ్యక్తియా ?

## 6. అపవాదియైన సాతాను



అతను అసహ్యుడా ?

అతడు నాశనముకాని వాడా ?

అతనికి మరణమున్నదా?

వానికివ్వబడిన శక్తి ఎలాంటిది ?

## 7. మన యేసుప్రభువు యొక్క రెండవ రాకడ



మన ప్రభువు ఎప్పుడు వచ్చునని ఎవరికైన తెలుసా?

## 8. సంఘము

ఎందుకు అది అనేక తేగలుగా విభజించబడియున్నది ?

అందరిని సంఘలను కలిపితే అది యేసుక్రీస్తు సంఘమౌతుందా?

క్రింది వాక్యప్రకారముగా, అందరూ ఐక్యత లేకుండుటకు కారణమేమి ?

ఎఫెసీ 4:3-6 - “శరీరము మొక్కటే”, బాప్తిస్మ మొక్కటే, “యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిమి”

## 9. దేవుని రాజ్యము

### అనగానేమి? ఇది నిజముగా ఉన్నదా?

### అది భూమిపై స్థాపించబడునా?

### లేదా పరలోకమందు మాత్రమే స్థాపించబడునా?



...ఇంకనూ చాలా విషయాలున్నవి !!

➡ ఈ **ఉపదేశములన్నిటిని** గూర్చిన మన **నమ్మకము** దేవుని వాక్య ఆధారముతో ఉన్నదా?

మీరు..**ఔను** అని జవాబిస్తే...మీకు ఖచ్చితంగా తెలుసా?...**మాకు ఖచ్చితంగా తెలిసు !**

**మనది కేవలం విశ్వాసమా, లేక...- "అతిపరిశుద్ధమైన విశ్వాసమా" ?**

**(ఈ ఉపదేశములలోని సత్యమును గూర్చి, రాబోయే తరగతులలో పరిశీలిస్తాము)**

ఈ **"అతిపరిశుద్ధమైన విశ్వాసమును"** గూర్చి మరల క్రింది వాక్యములో చదువుదాం-

**యూదా 1 : 20**

"ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద <u>మిమ్మును మీరు కట్టుకొనుచు,...</u>"

ఇది **దేవుని జ్ఞానము** నందు మరియు **"సత్యము"** అను
దేవుని మాటలపై విశ్వాసము నందు **క్రమమైన, స్థిరమైన**
అభివృద్ధిని సూచించుచున్నది

ఔను, **బైబిలు అధ్యయనం** మరియు జ్ఞానం వృద్ధి చేయుట అనునది **ఒక క్రమమైన, నిరంతర ప్రక్రియ.** ఇది **"మిమ్మును మీరు కట్టుకొనుచు"** అను పై వాక్యమును సూచించుచున్నది.

దీనిని గూర్చి మన ప్రభువు **మనకిచ్చిన హామీని** చదువుకొందాం–

**యోహాను 8 : 31,32**

**"...సత్యమును (దేవుని మాటలు) గ్రహించెదరు, అప్పుడు సత్యము (దేవుని మాటలు) మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా.."**

ఔను, **"సత్యము"**...అను **దేవుని మాటలు – తప్పిదము** నుండియు, **మూఢనమ్మకముల** నుండియు, అన్నిచోట్ల నున్న **తప్పుడు ఉపదేశములు(తత్వాలు)** ప్రజలను మోసగించి చిక్కులబెట్టుచున్న దాని నుండియు స్వతంత్రులనుగా చేయును.

**మనము దేవుని మాటలను, అందులోని జ్ఞానమును, దాని ఆశీర్వదమును గూర్చి క్రింది వాక్యములో చదువుదాం–**



## 2 తిమోతి 3 : 16,17

**"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది."**

ఔను, లేఖనముల అధ్యయనం మరియు జ్ఞానము క్రింద తెలిపిన దానికి ప్రయోజనముగా వుండును -

**"ఉపదేశించుటకును"**

బైబిలులో చెప్పబడిన ప్రతి అంశం మరియు ప్రతి బోధనలు యొక్క సకల **సత్యములు.**

**"ఖండించుటకును"**

**తప్పుడు నమ్మకాలపై వెలుగును** చూపిస్తూ, **బోధనలు మరియు సిద్ధాంతాలకు** సంబంధించి లోపాలను గుర్తిస్తుంది.

**"తప్పుదిద్దుటకును"**

**సత్యమునకు** అనుగుణమైన **నిజ బోధలను, సిద్ధాంతములను** చూపిస్తుంది.

**"నీతియందు శిక్ష చేయుటకును"**

జీవమునకును మరియు జీవితపు ప్రతి విషయములోని **జీవనశైలి** దేవునిచే అంగీకరించబడుటకు సంపూర్ణమైన మార్గదర్శి.

ఈ విషయములను మనము అర్థముచేసుకొన్న తర్వాత, మనకొక ఆశ్చర్యమైన ప్రశ్న రావచ్చును-

**ఈ బైబిలు జ్ఞానమును, అతిపరిశుద్ధమైన విశ్వాసమును,...నేటి క్రైస్తవుల మధ్యలో ఇంతగా బలహీనముగా ఉండుటకు గల కారణమేమి?**

దీనిని గూర్చిన జవాబును విశ్వాసము - **రెండవ భాగము** అను తర్వాతి పాఠములో తెలుసుకుందాం-

ఆఖరిగా, ఒక ప్రశ్న-

మీకేది <u>ముఖ్యముగా తోచుచున్నది</u>-

**బైబిలు పాఠనమా లేదా ప్రార్థనయా ?**

దీనికి జవాబును క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం-

**యూదా 1 : 20**

**"ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు,.."**

**మీరు ఇది గమనించారా?**

చూశారా, బైబిలు **ధ్యానించుట** ద్వారా వచ్చే జ్ఞానము నందు **<u>వృద్ధిపొందుటకు</u> మొదట** ప్రాధాన్యం ఇవ్వాలి, **తర్వాత** ప్రార్థనకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రాధాన్యతనిచ్చు ఈ సరియైన క్రమము, నేడు **మారినందుకు** గల కారణమేమి ?


నేడు క్రైస్తవులు బైబిలు నేర్చుకొనుటకు ఎందుకు ప్రాముఖ్యత ఇచ్చుట **లేదు** ?

మనము మరల వచ్చే తరగతిలో కలుసుకొని,

**బైబిలు నందు వ్రాయబడిన ప్రకారముగా ఈ ప్రశ్నకు జవాబును తెలుసుకుందాం.**

**ఆమేన్!**






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in